www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450





# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :333 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 శుక్రవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 333 | Rangareddy | Editor : Yela.Purushotham | 20 Friday , February 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం



**● ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి**

**నగర నిజం సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 19** పటాన్ చేరు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 396 వ జయంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామాలలో శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాజి రెడ్డి, శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ లను ఘనంగా సన్మానించిన శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ కార్యవర్గం



**రాయికల్ ఫిబ్రవరి 19 (నగర నిజం)** నూతనంగా ఎన్నికైనటువంటి రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ గారిని వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్యబి శ్రీధర్ రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ రాకేష్ గార్లను శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ గారు మాట్లాడుతూ రాయికల్ పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరి సూచనలు సలహాలు మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి ,కోశాధికారి కడపటి రాజేందర్రెడ్డి ,కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజారెడ్డి, దమ్మ గంగారెడ్డి& సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి, కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి, కేడీసీసీ మాజీ మెంబర్ పడిగల రవీందర్ రెడ్డి ఎద్దండిలింగారెడ్డి బోడగం మోహన్ రెడ్డి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 ( నగరనిజం) :** శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని బీఎస్పి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జి బంగారుగల్ల మహేందర్ అన్నారు. గురువారం పూర్వ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కూడలిలో బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని శివాజీ యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ... చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని బహుజనులు ఒక పండుగగా నిర్వహించాలని కోరారు. చత్రపతి శివాజీ మహారాజ్ బహుజనుల ప్రతినిధి అని కొనియాడారు. శివాజీ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువత అంతా ఏకం కావాలన్నారూ. శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శివాజీనీ స్ఫూర్తిగా తీసుకొని భారత యువత అసమానతలు లేని ఆధునిక భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వదిగల్ల బాబు, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కృష్ణ, కోశాధికారి రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# రూ.2 లక్షల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ ఫిబ్రవరి 19( నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన మల్యాల బాలయ్య యాదవ్ ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాలయ్యకు చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారారూ .2 లక్షల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు. జగిత్యాల లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రోజు బాధితుడి కుటుంబ సభ్యులకు ఈ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

## కుర్మపల్లెకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**రాయికల్ ఫిబ్రవరి 19 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కూర్మ పల్లె గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని, గ్రామంలో సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుర్మపల్లి సర్పంచ్ మల్లేష్ , ఉప సర్పంచ్ లతా గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే.... గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు.

# సంఘమిత్ర యూత్ రాయికల్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**రాయికల్ ఫిబ్రవరి 19 (నగర నిజం)** మహారాష్ట్ర గర్వకారణమై న మహావీరుడు హైందవ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ గారి 396 వ జయంతినీ ఈరోజు సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమము ముఖ్య అతిథులు నూతన రాయికల్ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్ గారు వాయిస్ చైర్పర్సన్ తరగ సౌజన్య బి శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గారి ధైర్యం, దూరదృష్టి పరిపాలన నైపుణ్యంలో భారత చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారని శివాజీ చూపిన మార్గం కేవలం చరిత్రకే పరిమితం కాకుండా ఆయన ఆదర్శాలను మన జీవితాల్లో అమలు చేస్తే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ రాయికల్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి, శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి ,కోశాధికారి కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, ఎద్దండి భూమారెడ్డి, పడిగల రవీందర్రెడ్డి, ఎద్దండి లింగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, దమ్మ గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, బోడుగా మోహన్ రెడ్డి లు సంఘమిత్ర యూత్ మరియు శివాజీ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మహేశ్వరం ఫిబ్రవరి 19, (నగరనిజం)** కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకశిలా యువజన సంఘ అధ్యక్షుడు గోలి వీరబ్రహ్మం, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జాల ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేవెల్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. వేడుకలకు గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్, ఉప సర్పంచ్ పాపగల రాములు ముఖ్య అతిథులుగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. గ్రామంలో ఐక్యతకు నిదర్శనంగా నిర్వహించిన ఈ శివాజీ జయంతి వేడుకలు ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత బలపరిచాయి.

# ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న గులాబీ నేత కార్తీక్ రెడ్డి సహా వివిధ పార్టీల నేతలు





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ లో మరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి వచ్చింది. శంషాబాద్ రాల్లగూడ రోడ్డులో ఏబీవీ మల్టీప్ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రీ లైఫ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఏబీవీ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని రాల్లగూడ రోడ్డులో ఏర్పాటుచేసిన ఏబీవీ రీ లైఫ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుక గురువారం నాడు ఘనంగా జరిగింది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, మహమ్మద్ తాజ్ భాయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, భాషా భాయ్,బీజేపీ సీనియర్ నేత నానా వల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు కొన మొల్ల శ్రీనివాస్, బూరుకుంట సతీష్, బైరమోని మల్లేష్ ముదిరాజ్, రాచమల్ల జయసింహ, ఆర్ కే రమేష్ తదితర నేతలు రీ లైఫ్ ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ మేరకు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్ తో పాటు టీం ఆఫ్ డాక్టర్ల బృందాన్ని కార్తీక్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్, కాంగ్రెస్ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి తదితర నేతలు అభినందించారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో సామాన్యుడికి అందని ద్రాక్షగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తక్కువ ఖర్చుకే వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని నేతలు ఏబీవీ రీ లైఫ్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్ తోపాటు ఇతర వైద్యుల బృందాన్ని అభినందించారు.

## అతిథులను ఘనంగా సన్మానించిన ఆసుపత్రి ఎండి డాక్టర్ ఆనంద్ కుమార్

ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన గులాబీ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, సంజయ్ యాదవ్, అమృత సుధాకర్ రెడ్డి, మహమ్మద్ తాజ్ బాబా, మల్కారం సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ బూరుకుంట సతీష్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, గులాబీ పార్టీ నేతలు చిలకమర్రి పరంధాములు, రమేష్, మహేష్ యాదవ్, కొమ్ము గోపాల్ తదితర నేతలను ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్, ఆస్పత్రి టీమ్ ఆఫ్ వైద్యుల బృందం డాక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# శివాజీ ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలి



- బండి గోపాల్ యాదవ్
- శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కాలనీ వద్ద ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు
- శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన మున్సిపల్ బాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నగరనిజం ప్రతినిధి):** హైందవ సాంప్రదాయాన్ని పరిరక్షించడానికి మొగల్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన పోరాట వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాల సాధన కోసం యువత కంకణ బద్ధులు కావాలని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బండి గోపాల్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నాడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఎయిర్ పోర్టు కాలనీ వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆర్.జి.ఐ.ఏ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ తో పాటు పలువురు విశ్వహిందూ పరిషత్ నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్... పోరాట ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ నేటి యువతకు ఆదర్శమని చెప్పారు. మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి హైందవ మతాన్ని పరిరక్షించుకోవడానికి చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మరాఠా యోధుడిగానే కాకుండా గొప్ప రాజనీతిజ్ఞుడిగా శివాజీ మహారాజ్ పరిపాలన సాగించారని బండి గోపాల్ యాదవ్ గుర్తు చేశారు. నేటి యువత చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని శివాజీ ఆశయాలు సాధన కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# తుల్జా భవాని మాతను దర్శించుకున్న శంషాబాద్ కాంగ్రెస్ నేతలు

- భవానీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు తీగల శివ ముదిరాజ్, బండి శ్రీకాంత్ యాదవ్, ఎం శ్రీకాంత్ యాదవ్





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నగరనిజం ప్రతినిధి):** తుల్జా భవాని మాత ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు చల్లగా ఉండాలని శంషాబాద్ కాంగ్రెస్ నేత, సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ ఆకాంక్షించారు. పార్టీ నేతలతో పాటు స్నేహితులతో కలిసి తుల్జా భవానీ మాతను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ లోని శంషాబాద్ సర్కిల్ కు చెందిన కాంగ్రెస్ నేత సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మాజీ కౌన్సిలర్లు బండి శ్రీకాంత్ యాదవ్, ఎం శ్రీకాంత్ యాదవ్ తదితర స్థానిక నేతలు గురువారం నాడు మహారాష్ట్ర లోని తుల్జాపూర్ లో తుల్జా భవానీ మాతను దర్శించుకున్నారు. గురువారం వేకువజామున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పేద పండితుల ఆశీర్వచనాలు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తుల్జా భవానీ మాత చల్లని చూపుతో రాజేంద్రనగర్ నియోజకవర్గంతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు, అన్నదాతలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సామాజికవేత్త, కాంగ్రెస్ నేత తీగల శివ ముదిరాజ్ ప్రకటించారు. శంషాబాద్ మాజీ కౌన్సిలర్ల తో పాటు స్నేహితులు, స్థానిక నేతలతో కలిసి తుల్జా భవానీ మాత అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి





- శంషాబాద్ జోన్ డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో శంషాబాద్ లో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు
- వేకువ జామున పారిశుధ్యం పై సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన సుమన్ రావు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించాలని శంషాబాద్ జోనల్ డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్న డిప్యూటీ కమీషనర్.... బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు పారిశుద్ధ్యం పై చర్యలు చేపట్టారు. గురువారం వేకువ జామున రంగంలోకి దిగిన డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు.... శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్లు, హుడా కాలనీ, ఎయిర్పోర్ట్ కాలనీ ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీసు రోడ్ల ప్రాంతాల్లో వరద నీరు ప్రవహించే కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం పట్ల డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు అసహనం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం విషయంలో ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరిస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు కాలనీలను సందర్శించి పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సుమన్ రావు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సుమన్ రావు అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో బాధ్యత రాహిత్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. మరోవైపు పారిశుద్ధ్యం విషయంలో ప్రజలంతా అధికారులకు సహకరించాలని సుమన్ రావు సూచించారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

## ఐనోల్‌లో ఛత్రపతి శివాజీ బైక్ ర్యాలీ

- ఘనంగా శివాజీ జయంతి వేడుకలు
- పాల్గొన్న యువసేన సభ్యులు, గ్రామస్తులు




**నగర నిజం ఫిబ్రవరి 19** సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఐనోల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో మహేష్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. శివాజీ మహారాజ్ చిత్రపటాలతో ప్రత్యేకంగా అలంకరించిన మోటార్ సైకిళ్లపై యువకులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. "జై శివాజీ.. జై భవాని" అంటూ యువత చేసిన నినాదాలతో ఐనోల్ పురవీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతలో దేశభక్తిని, పోరాట పటిమను పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి ఏటా ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి తరం యువత శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విప్ ధిక్కరణపై కఠిన చర్యలు

- పట్లోళ్ల మాధవి రెడ్డి అభ్యర్థిత్వం రద్దుకు కాంగ్రెస్ ఫిర్యాదు

**నగర నిజం ఫిబ్రవరి 19** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి రెడ్డి పై విప్ ధిక్కరణ ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలకు దిగింది. ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని ఎన్నికల అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పత్రిక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. పార్టీ నిర్ణయాలను విస్మరించి విప్‌ను ధిక్కరించిన నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణను కాపాడటానికి ఈ చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ పరిణామం ఇస్నాపూర్ మున్సిపల్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల అధికారులు తీసుకునే నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.



తెలంగాణ ప్రదేశ్
కాంగ్రెస్ కమిటీ, సంగారెడ్డి జిల్లా.

శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి
కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు
తేది: ...............
పత్రిక ప్రకటన

తేదీ: 19-02-2026

డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్,
......................
సంగారెడ్డి గారికి

ఇటీవల జరిగిన స్థానిక మునిసిపల్ ఎన్నికల్లో ఇస్నాపూర్ మునిసిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ తరపున పార్టీ అభ్యర్థిగా శ్రీమతి. పట్లోళ్ల మాధవి కి టికెట్ కేటాయించాము తాను ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందినారు కానీ ఇస్నాపూర్ మునిసిపాలిటీ చైర్మెన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన వ్యక్తి నీలం కవిత గారికి కాకుండా శ్రీమతి. పట్లోళ్ల మాధవి తాను ప్రలోభాలకు లొంగి బీ ఆర్ యస్ పార్టీ కి చెందిన చైర్మెన్ అభ్యర్థి మోటె సుమలత కి మద్దతు తెలిపి మునిసిపల్ చైర్మెన్ ఎన్నికకు మార్గం సుగమం చేసినారు అలాగే తాను బి ఆర్ యస్ మద్దత్తు తో మునిసిపల్ వైస్ - చైర్మెన్ పదవికి ఎన్నిక కావడం జరిగింది. ఈ విషయమై చైర్మెన్ ఎన్నికకు ముందు కాంగ్రెస్ పార్టీ తరపున చట్టపరంగా విప్ జారీ చేయగా తాను తీసుకోలేదు కానీ వాట్సాప్ మెసేజ్ చూసినారు దీనికి సంబంధించిన ఆధారం కూడా వుంది. ఈ విషయమై మేము కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లా ఎన్నికల ముఖ్య అధికారికి ఫిర్యాదు కూడా చేసినాము. ఇట్టి పరిణామం దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారి ఎన్నికల నిబంధనలకు లోబడి చట్టపరమైన చర్యలు తీసుకొని కౌన్సిలర్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు,

### కంచన్‌పల్లిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి



**వలిగొండ ఫిబ్రవరి19( నగర నిజం )** వలిగొండ మండలంలోని కంచన్‌పల్లి గ్రామాన్ని గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జి. జలంధర్ రెడ్డి గారు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద లబ్ధిదారురాలు కొలిచెలిమి నాగ గారి గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చి రెడ్డి గారు, వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజరయ్యారు. గృహ నిర్మాణం పూర్తయినందుకు లబ్ధిదారురాలు ఆనందం వ్యక్తం చేయగా, తుది విడత నిధుల మంజూరు త్వరితగతిన ఆమోదం పొందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ గారు హామీ ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన హాజరు నమోదు పుస్తకం, స్టాక్ రిజిస్టర్ మరియు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫణిగిరి కాలనీలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (నగర నిజం)** చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు అజయ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, మిత్రులు, కాలనీవాసులు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, పరాక్రమం, ప్రజాహిత పాలన నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, తోట మహేష్ యాదవ్, శివ ప్రకాష్, నాగలక్ష్మి, లక్కీ, కళ్యాణ్, ప్రవీణ్, సాయి, కనకరాజు, శ్రీనివాస్, వెంకటేష్, ఆంజనేయులు, గణేష్, జలంధర్, నరేష్, శ్రీధర్, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## శివజీ జయంతి ఉత్సాహంగా కుత్బుల్లాపూర్‌లో ఘన నివాళులు





- శివాజీ మహారాజ్ వీరత్వం ప్రతి యువకుడికి స్ఫూర్తి
- బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం

**కుత్బుల్లాపూర్, 18 ఫిబ్రవస్తరి (నగర నిజం ప్రతినిధి):** మహా వీరుడు, హిందూ హృదయ సమ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంతటా దేశభక్తి ఉత్సాహం నెలకొంది. గాయత్రి నగర్, రాఘవేంద్ర కాలనీ, అయోధ్య నగర్, న్యూ ఎల్‌బీ నగర్, శ్రీరామ్ నగర్, సూరారం కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజలు భారీగా పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహాలకు పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్ల జై శంకర్ గౌడ్ మరియు పులి బలరాం పాల్గొని ప్రజలతో కలిసి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి, దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, స్వాభిమానము, ధర్మ పరిరక్షణకు ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి హిందువుకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆదర్శాలను అనుసరించి మన సమాజం ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. నాయకులు మరింత ఉత్సాహంగా మాట్లాడుతూ "హిందువుల ఐక్యతే మన బలం. విభేదాలను పక్కన పెట్టి హిందూ సమాజం ఒక్కటిగా ముందుకు సాగితే దేశం మరింత బలపడుతుంది. ప్రతి హిందూ బంధువు సమాజ హితానికి, దేశాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలి" అని తెలిపారు. అదనంగా వారు పేర్కొంటూ "శివాజీ మహారాజ్ చూపిన వీరమార్గం యువతకు శాశ్వత ప్రేరణగా ఉండాలి. ధర్మం కోసం, దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు మనందరికీ గర్వకారణం. ఈ వేడుక ద్వారా యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ భావనలు మరింత బలపడాలని, శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి ఇంటికి చేరాలని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శివాజీ, జై భవాని" నినాదాలతో ప్రాంతం మార్మోగించారు. ప్రతి ప్రాంతంలో దీపాలంకరణలు, పూలతో శివాజీ మహారాజ్ విగ్రహాల అలంకరణలు ఆకట్టుకున్నాయి. శివాజీ జయంతి వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో సాగి ప్రజల్లో కొత్త ఉల్లాసాన్ని నింపాయి.

## రైతు బజార్ లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు






- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 నగర నిజం :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతుల సౌకర్యార్థం రైతు బజారులో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజారును ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, విక్రయదారులతో రైతు బజారులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి, వర్షా కాలన్ని దృష్టిలో పెట్టుకొని కనీస వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు బజారులో టాయిలెట్లు, షెడ్ల ఏర్పాటుతోపాటు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. వర్షపు నీరు రైతు బజార్ లోకి రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్. అర్థ సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## గీతంలో ప్రయోగాల రూపకల్పనపై కార్యశాల



'**నగర నిజం ఫిబ్రవరి 19** సంగారెడ్డి జిల్లా జేఎంపీ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), గణాంక ఆప్టిమైజేషన్' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పనను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20-21) నిర్వహించిన సదస్సుకు సన్నాహకంగా దీనిని ఏర్పాటు చేశారు. జేఎంపీ సాంకేతికతను ఉపయోగించి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డీవోఈ, గణాంక ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను వర్తింపజేయడంపై ఆచరణాత్మక విధానాలపై కార్యశాల దృష్టి సారించింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, కేస్ స్టడీల ద్వారా ప్రయోగాత్మక రూపకల్పన, డేటా విశ్లేషణ, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో పాల్గొన్నవారు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. జేఎంపీ అకడమిక్-ఇండియా అధిపతి మురళీధరన్ ఆనందమూర్తి ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బలమైన ఔషధ పరిశోధన కోసం సమర్థవంతమైన, క్రమబద్ధమైన ప్రయోగాలను నొక్కి చెప్పే స్క్రీనింగ్, ఆప్టిమైజేషన్ డిజైన్లు, ఫార్ములేషన్, మిక్స్ చర్ డిజైన్లు, కస్టమ్ డిజైన్ స్ట్రాటజీలు, క్యూబీడీ సూత్రాలు వంటి కీలక భావనలను ఆయన పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని తన స్వాగత ప్రసంగంలో వర్క్ షాపు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పూజా మిట్టల్ వందన సమర్పణ చేయగా, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

నగరనిజం

20 శుక్రవారం, ఫిబ్రవరి 2026

# కొండూరు గ్రామంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ కార్యక్రమం

- **నిర్మాణ బాధ్యతలు గ్రామ మహిళా సంఘాలకు అప్పగింత వారిపట్ల విశ్వాసానికి నిదర్శనం**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 19 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళల సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో కొండూరు గ్రామానికి మంజూరైన మహిళా సంఘ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు పెద్ద కృష్ణారావు మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మి లు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాట్లాడుతూ గ్రామంలో మహిళా సంఘాల సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు స్వయం ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు కేంద్రంగా ఈ భవనం మారుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడా మహిళా సంఘభవన నిర్మాణ బాధ్యతలను స్వయంగా మహిళా సంఘాలకే అప్పగించిన ఉదాహరణలేదని గ్రామ పెద్దల సమ్మతితో ఈ బాధ్యతలను మహిళలకే అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. ఇది మహిళల నాయకత్వ సామర్థ్యంపై గ్రామానికి ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, మహిళలు స్వయంగా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ పారదర్శకంగా నాణ్యతతో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమాన్ రాముడు, వార్డు సభ్యులు కావలి ఈశ్వరయ్య, దొబ్బలి వెంకటయ్య, గుందిమల్ల సుధాకర్, నాయకులు నల్లపోతుల కురుమయ్య, రెడ్డి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వేణు, కర్ణాకర్ మరియు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ్‌నగర్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులను కలిసిన కాలనీ ప్రతినిధులు



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (నగర నిజం):** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని మాధవ్‌నగర్ కాలనీలో కొనసాగుతున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కాలనీ ప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో లో వోల్టేజ్ సమస్యతో పాటు హెవీ లోడ్ కారణంగా తరచుగా కరెంటు ట్రిప్ అవుతున్న నేపథ్యంలో ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్ మరియు బైరాములగూడ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతాలు గారిని కలిసి సమస్యలను వివరించారు. ప్రస్తుతం ఉన్న 160 కెవి ట్రాన్స్ఫార్మర్ సరిపోకపోవడంతో మరో కొత్త 160 కెవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రోడ్ నెంబర్1లో రహదారి మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను ప్రజల భద్రత దృష్ట్యా ఇతర ప్రదేశానికి మార్పిడి చేయాలని కోరారు. కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు మరియు విద్యుత్ తీగలకు చెట్లు అడ్డంగా పెరిగి ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతున్నందున వాటిని తొలగించేందుకు ఎల్ఓసీ అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద చెట్లను తొలగించే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కూడా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి ఉయ్యాల యాదయ్య గౌడ్, కోశాధికారి రమా విజయసేన రెడ్డి పాల్గొని అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

# మన్సూరాబాద్ డివిజన్ న్యూ జడ్జెస్ కాలనీ ఫేస్:1లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ









**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (నగర నిజం):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని న్యూ జడ్జెస్ కాలనీ ఫేస్1లో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు కాలనీ అధ్యక్షులు బి. శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, కొప్పుల విట్టల్ రెడ్డి మాజీ కార్పొరేటర్, బిజెపి డాక్టర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మొర్రిశెట్టి సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేములయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జక్కిడి సత్య తేజ రెడ్డి, పోచబోయిన సురేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మరియు కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహోన్నత నాయకుడిగా చరిత్రలో నిలిచారని, తన తల్లి సూచనలను ఆచరిస్తూ అనేక విజయాలు సాధించిన వీరుడిగా ఆయన నేటికీ యువతకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ భేదాలు ఉండాలని, మిగతా సమయాల్లో ఐక్యతతో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని సూచించారు. ఇటువంటి మహానుభావుల జయంతి కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శవంతమైన నాయకుల జన్మదిన రోజులను పేద ప్రజలకు అవసరపడే కార్యక్రమాలు చేసినందుకు చాలా సంతోషిస్తున్న అని నూతన న్యూ జడ్జెస్ కాలనీ కమిటీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి. శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ శివాజీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ దిలీప్ కుమార్ కాంధర్ డయాబెటిక్ సెంటర్ ఆస్టోరియన్ ఫార్మసిటిక ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కే అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించామని, పేద ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకుని సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, వైద్య బృందం మరియు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ చత్రపతి శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మారోజు షణ్ముఖా చారి, యం బిక్షపతి సాగర్, కమిటీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. యాదయ్య, సహ ప్రధాన కార్యదర్శి టి. సుకుమార్, కోశాధికారి వై. మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్. గోపినాథ్, జి.గోవిందరెడ్డి, డి.బిక్షపతి గౌడ్, పి.మోహన్ రావు, ఊర్మిళ, సంయుక్త కార్యదర్శి యం. శివ ముఖాడె, ఎస్ శంకర్ యాదవ్, జగదీష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే బి. కృష్ణ, సి. రమేష్, కె. అరుణ్ కుమార్, బి. చన్నయ్య, తదితరులు, కార్యవర్గ సభ్యులు, మహిళా ప్రతినిధులు డి.మహేశ్వరి, డి కావ్య, మోహినమ్మ, కృష్ణమ్మ, వెంకటమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.





# మంచి ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా చదవాలి



**రాయికల్ ఫిబ్రవరి 19(నగర నిజం)** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా చదవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు. రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో గురువారం తాట్లవాయి పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, మానిటరింగ్ టీం సభ్యులు బొమ్మకంటి రవికుమార్ ,యం.రవీందర్ లు పదవ తరగతి విద్యార్థుల అంతర్గత పరీక్షల,ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , మార్చి లో జరిగే వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆ దిశగా విద్యార్థులు ఇష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఇటిక్యాల ప్రధానోపాధ్యాయులు యస్.సదాశివ్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ తరంగిణి ఎ.రజిత,యస్.శోభ,పి.రమేష్ యం.డి.రాజమహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# గోపన్ పల్లి లో శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- **శివాజీ విగ్రహానికి నివాళులర్పించి అన్నదానం చేసిన గ్రామస్తులు**



**ఫిబ్రవరి 19,(నగరనిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను గురువారం రోజు శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో శివాజీ విగ్రహంకు నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమరి బాల్ రాజ్,ఉప సర్పంచ్ కోట్ల జ్యోతి,మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కమ్మరి రామాచారి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు,ఉత్సవ కమిటీ సభ్యులు కుమ్మరి బుచ్చన్న,కాటం నరేందర్ రెడ్డి,వడ్డే ప్రసాద్ ఉప్పరి వేణు గోపాల్,గాల్లెన్న గారి కృష్ణ రెడ్డి,దేవమాతన్ రెడ్డి వల్లభ్ రెడ్డి,ఉప్పరి రమేష్, అనంతి రాందేవ్ రెడ్డి,వరుణ్ రెడ్డి,మహేష్ రెడ్డి,బూరన్,ఎల్ల రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

# వీరశౌర్యానికి ప్రతీక& జగద్గిరిగుట్టలో శివాజీ జయంతి

- **జోషి నందివాలా ఆధ్వర్యంలో దేశభక్తి ఉత్సవం ఎస్ఐ వినయ్ రెడ్డి ప్రేరణాత్మక సందేశం**





**కుత్బుల్లాపూర్, 19 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):** మహా యోధుడు, స్వాతంత్ర్య దీక్షకు ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్టలో దేశభక్తి ఉత్సాహం ఉప్పొంగింది. జోషి నందివాలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో యువత, మహిళలు, వృద్ధులు సమానంగా పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ప్రాంగణ మంతా జాతీయ జెండాలతో, పూలతో అలంకరించబడగా "జై శివాజీ జై భవాని" నినాదాలతో ప్రాంతం మార్మోగింది. కార్యక్రమంలో డి. పవన్, డి. కిషోర్, ఎం. గులాబ్, పి. సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వినయ్ రెడ్డి మాట్లాడుతూ "ఛత్ర పతి శివాజీ మహారాజ్ ధైర్యానికి, స్వాభిమా నానికి ప్రతిరూపం. ఆయన స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శనం కావాలి. దేశం కోసం శ్రమించటం, ధర్మం కోసం నిలబడ టం ఆయన జీవన పాఠం" అని పేర్కొన్నారు. ఆయన కొనసాగిస్తూ "హిందూ సమాజ ఐక్యతే మన బలం. మనమ ందరం ఏకతా భావంతో ముందుకు సాగితేనే శివాజీ మహారాజ్ కలల భారతం సాకారం అవుతుంది. యువత దేశ సేవను ధ్యేయంగా తీసుకోవాలి" అని పిలుపుని చ్చారు. కార్యక్రమం ముగింపులో దీపారాధన నిర్వహించగా, స్థానిక యువత దేశభక్తి గీతాలు ఆలపించారు. దేశ ప్రేమ, ధర్మ పరిరక్షణ, స్వాభిమాన భావనలతో నిండిన ఈ వేడుక జగద్గిరిగుట్ట ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేపింది.

# ఈనెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు

- **ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ కోర్సులలో 8394 మంది హాజరుకానున్న విద్యార్థులు**
- **ఇంటర్ ద్వితీయ సం"లో జనరల్, ఒకేషనల్ కోర్సులలో 8006 మంది హాజరుకానున్న విద్యార్థులు**
- **జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 నగరనిజం :** వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల అవగాహనా కార్యక్రమం లో అయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 25 నుండి,ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 26 నుండి ఇంటర్ పబ్లిక్ థియరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కాగా ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 6708మంది , ఒకేషనల్ విద్యార్థులు 1686 మంది ఇంటర్ ద్వితీయ జనరల్ విద్యార్థులు 6549, ఒకేషనల్ విద్యార్థులు 1457 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 8394 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 8006మంది, హాజరుకానున్నారని అన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 28 థియరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్ థియరీ పరీక్షలను తెలంగాణ ఇంటర్ బోర్డ్ నియమ, నిబంధనల ప్రకారం పకడ్బందీ గా నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో తాగు నీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో అందరూ అప్రమత్తం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు డి. బుచ్చి రెడ్డి , సత్తయ్య, డిస్ట్రిక్ట్ బల్క్ ఇంచార్జ నర్సింహారెడ్డి, సురేశ్వర స్వామి, వెంకటేశ్వర రావు వివిధ కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ మెంబర్స్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబెర్స్, కస్టోడియన్స్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE